# క్షమార్పణ

పెళ్ళి చేసి వెళ్ళిన కమల!
అందచందాలు కల కమల!
చదువుసంధ్యలో ఉన్న కమల!
కాలేజీలో చదువుతున్న కమల!
అంతవరకూ పెళ్ళి వద్దన్న కమల.
ఓ నాటి సాయంకాలం......
కాలేజీ నుంచి ఇంటికి వచ్చి బట్టలు మార్చుకొని తల్లి దగ్గరికి వెళ్ళింది.
వ[illegible] కుంపటి.
బొగ్గులతో నిండిఉన్న కుంపటి.
నిప్పులు చిమ్ముతూ సెగవస్తున్న కుంపటి ముందు కూర్చున్న తల్లి దగ్గరికి వెళ్ళి,
"అమ్మా" అంది కమల.
ఏమిటన్నట్టు చూసింది తల్లి, కమలవైపు.
సిగ్గు నవ్వులనాపుకొంటున్న కమలని,
ఎల్లా చెప్పాలో తెలియని కమలని,
బెరుకుగా ఉన్న కమలని,
సిగ్గు భయంతో కూడుకున్న కమలని చూచి,
"ఏమిటమ్మా" అంది మాతృప్రేమ ఉట్టిపడే కంఠంతో, ఆ బొగ్గులతో నిండిఉన్న కుంపటి ముందు కూర్చున్న కమల తల్లి.
పెదవులు కదిపింది కమల.
మాట చెప్పలేకపోయింది కమల.
తల వంచేసుకుంది కమల.
ధైర్యం కూడగట్టుకుంది కమల.
తలెత్తి తల్లివైపు చూచింది కమల.
సిగ్గు ముంచుకొచ్చింది కమలకు.
మళ్ళీ తల దించేసుకుంది కమల.

కూతురును పరీక్షగా చూస్తున్న కుంపటి ముందు కూర్చున్న ఆ తల్లికి తన బిడ్డ ఎందుకో బాధ పడుతోందని తోచింది కాని పిల్ల మొహంలో సిగ్గు చూచి కొంత సంతోషించింది. ఈనాటికైనా పిల్ల ఒప్పుకోబోతున్నదని సంతోషించింది. ఆమె మొహం గూడా వింత కాంతులు వెదజల్లింది సంతోషంవల్ల. కూతురును దగ్గరికి తీసుకొని నవ్వి అడిగింది: "ఏమమ్మా! ఒప్పుకొంటావా, పెళ్ళి చేసుకుంటావా?"

సిగ్గు పడుతున్న కమల,
తల వంచుకొని కూర్చున్న కమల,
అంతవరకూ మాట్లాడలేకపోయిన కమల,
ఏదో చెప్పదామని తొందరగా పరుగెత్తుకొని వచ్చిన కమల ఓరగా తల్లివంక చూచి ఏదో చిరునవ్వు నవ్వింది, అసలే వంగిఉన్న తల ఇంకా వంగిపోయింది. ఏదో బాధ తీరినట్లు లేచి తన గదిలోకి పరుగెత్తిపోయింది.

తల్లికి పట్టలేని సంతోషం!
అంతవరకూ లేని సంతోషం!
హఠాత్తుగా వచ్చిన ఈ సంతోషం!
హృదయం మీదనించి పెద్ద బరువుని తీసివేసిన సంతోషం!
ఆ కన్నతల్లిని ముంచివేసింది.

కొద్ది రోజులలోనే పెళ్ళయిపోయింది కమలకి. చదువు మధ్యలో ఆపివేసి కాపురానికి వెళ్ళిపోయింది కమల.

కాలేజీలో అందరిని ఆశ్చర్య సాగరంలో ముంచి తన భర్తతో వెళ్ళిపోయింది కమల.

## 'నివేదం'

పెళ్ళికి ఎల్లా ఒప్పుకుంది కమల? పెళ్ళి అసలే చేసుకోనన్న కమల పెళ్ళి ఎల్లా చేసుకుంది?

* * *

ఓనాటి సాయంకాలం కమల గదిలో కూర్చుని ఏదో చదువుతోంది. ఎదురింటివాళ్ళ పిల్లలు తన తమ్ముళ్ళు చెల్లాయిలతో కలిసి ఒకటేఅల్లరి చేస్తున్నారు బయట. బయటికివచ్చి చూచింది. పిల్లలంతా ఒకటే గోల చేస్తూ ఒకళ్ళమీద ఒకళ్ళు పట్టి పోసుకుంటున్నారు. చికాకు వేసింది కమలకు. ఎదురుగా, చేతి కందిన పిల్లవాడి వీపుమీద ఒక దెబ్బ వేసింది. వాడు ఏడుపు లంకించుకున్నాడు. వాళ్ళమ్మ బయటికి వచ్చింది.

పిల్లవాడు తప్పుచేసి ఉండవచ్చు. అది ఆవిడకి తెలిసి ఉండవచ్చు. అయినా తనపిల్లవాణ్ణి ఇంకొకరు కొట్టటం చూసి ఆ తల్లి హృదయం భరించలేకపోయింది. పిల్లవాణ్ణి దగ్గరికి తీసుకొని ఓదార్చింది. కొంతసేపటికి వాడి ఏడుపు తగ్గింది. ఈ లోపల ఆ ఎదురింటి ఆవిడ తన ఎదురింటి కమలని "రాతి హృదయం కల దానివి. నీ కడుపు కాలిపోను. పిల్లవాడిమీద చెయ్యి చేసుకుంటావా? పిల్లల్ని కంటేగాని వాళ్ళమీద ప్రేమ పుట్టదు. బండలు, గేదెలాగా ఇంత పెరిగితే సరా?..." అని గొంతు కళ్ళి, ఇష్టం వచ్చినట్టు తిట్టింది.

కమల ఏడుస్తున్న పిల్లవాణ్ణి చూస్తూ నుంచుంది. ఎందుకో తను తప్పు చేశా ననుకొని బాధ పడటం ప్రారంభించింది. వెంటనే గదిలోకి వెళ్ళిపోయింది.

"పెళ్ళి చేసుకున్నవాళ్ళకి పిల్లల్ని కంటేనే సరి" అనే కమలకు—ఆ రాత్రల్లా పిల్లలూ తల్లిదండ్రులు, వాళ్ళ మధ్యగల ప్రేమ—ఈ విషయాలే మనస్సులో తిరగటం ప్రారంభించాయి. తన తల్లిదండ్రులు తన కోసం పడుతున్న బాధలు ఎదురుగా నిలిచాయి. మాటి మాటికి ఎదురింటావిడ అన్న మాటలు చెవుల్లో రింగు మంటున్నాయి.

ఆ రాత్రే తను పెళ్ళి చేసుకోవాలని, ఓ తల్లిని కావాలని నిశ్చయించుకున్నది.

* * *

రెండు సంవత్సరాలయినా కమల తల్లి కాలేదు. తనకు మనశ్శాంతి లేదు. తను తల్లి కాలేదా? ఆ నాడు తన ఇంటి ముందు దాటిన అన్నట్టు. తను తల్లి కాలేదా? రెండు సంవత్సరాలయినా తను తల్లి కాకపోవటానికి కారణం ఏమిటి? ఇవే ప్రశ్నలు. ఇవే ఆలోచనలు ఎప్పుడూ.

ఆనాడు ఇంటికో స్వాములవారు వచ్చారు. ఆయనకు జ్యోతిష్యం వచ్చని అన్నారు. ఆయన ఇంట్లోవారందరికీ తెలుసు. వాళ్ళందరూ ఆయన్ని శ్రద్ధాభక్తులతో చూస్తారు. భోజనంచేసి కూర్చున్న స్వాములవారిదగ్గరకు వెళ్ళింది కమల. వినయంగా నమస్కరించింది

"ఏమిటమ్మా!" అన్నారు ఎంతో ఆప్యాయంగా స్వాములవారు.

"ఎందుకో బాధ పడుతున్నట్టున్నావు. ఏమిటమ్మా?"

చెయ్యి జాపి "స్వామీ! నాకు పిల్లలు కలుగుతారా? నేను తల్లిని అవుతానా చెప్పండి" అనడిగింది కమల.

ఇంత చిన్న వయస్సులో, ఈ కాలంలో పిల్లలు కావాలని విని ఆశ్చర్యపోయారు స్వాములవారు. చెయ్యి చూసి నెమ్మదిగా "అవుతా వమ్మా! కొద్దికాలంలోనే ఒక తల్లి వవుతావు" అన్నారు.

(మిగత 64 వ పేజీలో)

## పాములు

పాములు మూడవ భాగం వ్యాసము వచ్చే సంచికలో ప్రచురిస్తాము. వ్యాసములో విష సర్పాల ప్రమాదాలనుండి తప్పుకొనే విధానాలగురించి వివరించబడింది.

# క్షమార్పణ


(16 వ పేజీ తరువాయి)

పెద్ద ఖరుపు తీరిన ట్లనిపించింది కమలకు. అంత వరకు ముఖంమీద కనపడ్డ బాధ పోయింది. ఏదో తెలియని ఆనందం కలిగింది. మనిషిని ఓ విధమైన సిగ్గు ఆవరించింది. వెంటనే స్వామివారికి వంగి నమస్కరించి వెళ్ళిపోయింది.

సంవత్సరం తిరక్కుండానే కమల తల్లి అయింది. ఆ నాడు ఆ ఇంటి ఆనందానికి మేరలేదు. అందరి కంటె కమలకు కలిగిన ఆనందం చెప్పతరం కానిది. తను తల్లి అయింది! తను ఓ పెద్ద పోటీ గెలిచా నను కున్నది. పట్టరాని ఆనందంతో పిల్లవాణ్ణి ఎత్తి ముద్దు పెట్టుకుంది. తనకు తెలియని ఓ భావం తనని ఆ పిల్ల వాడివైపు లాగటం ప్రారంభించింది. పిల్లవాడు ఏడుస్తే తనెందుకో బాధ పడటం—తనకే తెలియకుండానే—తనకే ఆశ్చర్యం కలిగించింది. చిన్న పిల్లల్ని ఎత్తుకోవా లంటే చికాకు పడే కమల తన పిల్లవాణ్ణి క్రిందికి దించ లేదు.

విధిని ఎదిరించగలవా రెవరు? తొమ్మిదో రోజున పిల్లవాడు అందరిని విచారంలో ముంచి, కమలకు తిరిగి మనశ్శాంతి లేకుండాచేసి వెళ్ళిపోయాడు.

పిల్లవాడు చనిపోవటానికి కారణం ఎదురింటావిడ అన్న మాటలని కమల ఉద్దేశం. ఆ నాడు తనకు తల్లి, పిల్లవాడి మధ్య ఉండే ప్రేమ తెలియలేదు. ఆ తల్లి, పిల్లవాడిమీద ఉన్న ప్రేమచేత తనని తిట్టింది. "కడుపు కాలిపోను" అంది. ఆ మాటవల్లే తన కొడుకు మరణించాడు. తను మళ్ళీ ఒంటరిదే. తను తల్లి కాలేదు. తిరిగి కమల మనస్సు ఈ బాధతో నిండి పోయింది. కాని, సంవత్సరానికల్లా తిరిగి తల్లి అయింది. ఎంతోమంది దేవుళ్ళకు మొక్కుకుంది తనసంతానాన్ని కాపాడమని. తను ఇప్పుడు పిల్లల్ని నిర్లక్ష్యంగా చూడనని, తనకి తనుపడ్డ బాధవల్ల, తల్లికి, పిల్లవాడి మీద ఉండే ప్రేమ తెలిసిందని తన భావనలోనే ఎదురింటావిడకు క్షమార్పణ చెప్పుకుంది.



Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indain Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Nalla Venkateswar Rao.

# ★ క్రీస్తు పుట్టుక ★

(15 వ పేజీ తరువాయి)

క్షణికం. ఇక అక్కడ వుండటం మంచిది కాదను కున్నారు కాబోలు, గబగబ అక్కడనుంచి బయలు దేరి వాళ్ళు చేరాలసిన స్థానాలకి బయలుదేరారు ఆ ముగ్గురు బాటసారులూ.....

కొంతదూరం నడిచాక ఒకరి మొహాన్ని మరొకరు చూసుకోనడానికి ప్రారంభించారు. అప్పుడు ఆ గ్రామాలనుంచి ఇండ్లదోవకి పట్టినప్పుడు కావలసి నన్ని వస్తువులు వాళ్ల సంచుల్లో వున్నాయి. ఒక సంవత్సరమా, కాదు కాదు, రెండు మూడు ఏండ్లు తినటానికి భోజన పదార్థాలు వాట్లో వున్నాయి. సర్వావస్థల్లో వేసుకోనటానికి అవసరమైన దుస్తులు వున్నాయి. వంటచెరకు బోలెడు వుంది...ధనమో, పణమో సంపాదించారు.

అవన్నీ ఎక్కడ వున్నాయి? పట్టు చేతులు, వుత్త మూటలు. అన్నీ అక్కడ వదలిపెట్టి వచ్చారు.

"ఎందుకు అలా దానం చేశాం చెప్పూ?" అని తలను గోకుకుంటూ దాసరి బిస్తమనిషిని ప్రశ్నించాడు.

"అదే అర్థం కావటం లేదు" అని నలుగుకొంటూ గొర్రెలకాపరి అన్నాడు.

"నాకూ ఇదంతా మాయగా వుంది" అని బిస్త వాడు అటు తిరిగి చూస్తూ నింపాదిగా అన్నాడు.

"ఆ పాప భగవంతుని అవతారం కాదు కాబోలు" అని విస్వరపోతూ అన్నాడు గొర్రెలకాపరి.

"అవతారమైతే అలా వుంటాడా?....కిరీటం వుండాలి. పట్టుబట్టలు వుండాలి. బంగారు ఆభరణా లను వేసుకుని వుండాలిగా!..." అని తను నేర్చుకున్న విద్యని వాళ్ళకి తెలియజేయటానికి దాసరి ప్రారం భించాడు.

"ఆ రోజున ఆరాటి లాంఛనాలతో ప్రభువు రాలేదే? పశువులలో పుట్టాడు. ఆ సంగతి ఎలా మరచి పోగలుగుతాం?" అంటూ కాపరి తను విన్న సంగతు లను చెప్ప నారంభించాడు.

"ఆ రోజున అలాగు జరిగివుండవచ్చు....కాని మనం ఆ కష్టార్జితమైన వస్తువుల్ని ఎందుకు ఇచ్చామో, ఇంక ఎంత గాలించినా అర్థం కావటం లేదే?" బిక్కమొహం వేసుకుని బిస్త అన్నాడు.

అది క్లిష్టసమస్య. దాన్నితేల్చటానికి ఆ ముగ్గురూ భగీరథ ప్రయత్నాలు చేసినా 'అంతు' లేని ఇంతూ వంతూ తెలియలేదు.......

ఇలా తర్జనభర్జన చేస్తూవున్న ఆ ముగ్గురికి ఆ కష్టార్జితమైన వస్తువులు పోయాయనే బాధ ఏ కోశానా లేదు. చెప్పరానంత ఆనందం. అలా తిండి తిప్పలులేక కష్టపరిస్థితుల్లో వున్న ఆ తల్లికి అవసరా లాన సహాయం చేశాను. దాంతో ఆ పసిపాప కుదుట బడుతుంది. వాళ్ల చిన్న కష్టాలు ఆ వుండవు.

అది క్రిస్మస్ పండుగ. ఇంట్లో చేసుకోవలసి క్రిస్మస్ వుత్సవాన్ని ఇలా అడవిలో ఆ అనంద భూతులతో జరుపుకున్నందుకు ఆ ముగ్గురూ సంతో షించారు. ఆ మధురానుభూతులతోనే చివ ర ఇండ్లకు చేరుకుని ఈ ఆనందవార్తను ఇంటివాళ్ళతోటి చెప్పుకుని తృప్తిపడ్డారు. ఆ సంఘటనను ఆ జన్మలో ఎలా మరచిపోగలుగుతారు.

అదే వాళ్ళకి నూతన శక్తిని ఇచ్చింది. చెప్పరాని వుత్సాహాన్ని ఇచ్చింది.

# విద్యుచ్ఛక్తి ఉపయోగం

విద్యుచ్ఛక్తితో మనం అనేక సదుపా యాలు పొందుతున్నాం. ముఖ్యంగా గృహిణులకు విద్యుచ్ఛక్తివల్ల ఎంతో ఉప కారం జరుగుతుంది. కాని గృహములందు అన్ని సౌకర్యాలనూ పొందడానికి కావలసి నంత విద్యుచ్ఛక్తి లేకపోవడంచేత ఆ సౌక ర్యాలను పొందలేకుండా వున్నాం. ఇక మీదట ఆ చిక్కు వుండదు. గొప్ప మార్పు రానున్నది. భారత పరిశ్రమలో వివిధ శాఖలలోనూ ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిన "టాటాస్" సంస్థవారు ప్రస్తుతం బొంబాయిలో చాలావరకు విద్యుచ్ఛక్తిని అందజేస్తున్నారు. ట్రాంబే నూనె శుద్ధి కర్మాగారాలవద్ద కొత్తగా పెరు థర్మల్ పవర్ స్టేషన్‌ను కడు తున్నారు. ఈ సంవత్సరాంతంలోగా దీని వల్ల ఆ ప్రాంతం ప్రజలకు కావలసినంత విద్యుచ్ఛక్తి లభ్యమవుతుంది. ఇటు వంటి శుభవార్త ముఖ్యంగా స్త్రీలను ఎక్కువగా ఆకర్షిస్తుంది. స్నానాల గదిలో వేడినీళ్ళు కాచుకోవడం దగ్గరనుండి వివిధ గృహకృత్యాలూ చాలావరకు విద్యుచ్ఛక్తి సహాయంతో స్త్రీలు సులువుగా నిర్వ హించవచ్చును.

విద్యుత్ప్రపంచం స్త్రీలకు ఆదర్శ ప్రపంచ మనవచ్చును. "టాటాస్" సంస్థ వారు చేస్తూన్న యీ సదుపాయంవల్ల స్త్రీ జీవిత విధానంలోను, పిల్లల జీవిత విధానంలోను చక్కని మార్పులు రాగల అవకాశా లెన్నో వున్నాయి.